తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
08 నవంబర్ 2025
పేజీలు : 8



## రెండో రోజు 46 మంది పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్




**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 07 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో రెండోరోజు శుక్రవారం 46మంది పెన్షనర్లకు ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను అందజేశారు. గత రెండు రోజులుగా జీఎం కార్యాలయంలో మాజీ ఉద్యోగుల సౌకర్యార్థం సీఎంపీఎఫ్ కార్యాలయం సిబ్బంది నిర్వహిస్తున్న ఈ క్యాంప్‌లో చివరి రోజు 46మంది పెన్షనర్లను డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను తీసుకున్నారని జీఎం తెలిపారు. ఈ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల ద్వారా పెన్షన్ ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, ఏజీఎం (ప) పీ. అరవింద్‌రావు, డీజీఎం(ఫై) వెంకటరాంచంద్ర, సంక్షేమాధికారి అజీజ్, నరేష్‌లు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ పేరుతో కార్మికులను, కుటుంబాలను అవహేళన చేస్తున్న పట్టించుకోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

### సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 07 (జనంసాక్షి) :** క్రమశిక్షణ పేరుతో కార్మికులను వారి కుటుంబాలను అవహేళన చేస్తున్న పట్టించుకోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఇటీవల సింగరేణి వ్యాప్తంగా గైహాజరు కార్మికులకు క్రమశిక్షణ పేరుతో యజమాన్యము సర్కులర్ విడుదల చేసిన తర్వాత గుర్తింపు, ప్రాతినిధ్య సంఘులు దానిని స్వాగతించడాన్ని తప్పుపడుతునామన్నారు., కార్మిక హక్కులను హరించడానికి ప్రైవేటీకరణను పెంచి పోషించడానికి, ప్రభుత్వాలు పలు వ్యూహాత్మకమైన ఆలోచనలు చేస్తున్నాయని, సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి కార్మికులను వారి హక్కులను రక్షించుకోవడానికి అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాడాల్సిన బాధ్యత గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు తీసుకోవాలని లేనియెడల కార్మికులు భవిష్యత్తులో కార్మిక సంఘాలను నమ్మే పరిస్థితి ఉండదని గుర్తింపు ప్రాథమిక సంఘాలను హెచ్చరించారు, ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ముత్యంరావు, ఆర్జీ-2 ఏరియా సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్, నాయకులు సంపత్, భూమయ్య, రామ్ ప్రసాద్, సాంబరావు, రాంసాగర్, నరసింహారావు, వినేష్, శివకుమార్, నాగరాజు, తిరుపతి, ప్రశాంత్, జగదీష్, వినయ్ రాజ్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## వందేమాతరం గీతాలాపన చేస్తున్న జీఎం, అధికారులు



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 07 (జనంసాక్షి) :** జాతీయ గీతం "వందే మాతరం" రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వందేమాతరం గీతాలాపన చేయు సూచననుసరించి ఆర్జీ-2 ఏరియాలో మాస్ సింగింగ్ ఆఫ్ వందేమాతరం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య ప్రారంభించి గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందే మాతరం గీతంను బంకిమ్ చంద్ర చట్టర్జీ 1875 నవంబర్ 7న రచించారని తెలిపారు. ఈ గీతం భారత స్వాతంత్ర్య సమర యుగంలో దేశభక్తి ఉత్సాహాన్ని ప్రేరేపించిందని, భారత జాతి ఐక్యతా భావనకు,ఆత్మగౌరవానికి కవితాత్మక రూపాన్ని ఇచ్చిందన్నారు. దేశం ప్రపంచంలో నెం-1 కావాడానికి మనమేం చేయాలో ఈ సందర్భంగా ప్రస్తావించారు. అంతేకాక దేశం ఎదుగుదలకు సంస్థ రేర్ ఎలిమెట్స్ వెలికితీత గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మోహర్, ఏజీఎం(ప) అరవింద రావు, అధికారులు చంద్రశేఖర్, షరీఫ్ మహమ్మద్, ధనుంజయ్, వెంకటరాంచంద్ర, సురేష్‌బాబు, ఆశ్వీనీ, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ చిట్టంపల్లి మహేందర్ సంక్షేమాధికారులు అజీజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం గీతాలాపన

**సుల్తానాబాద్,నవంబర్ 07(జనంసాక్షి) :**

సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం 'వందేమాతరం' గీతం రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ వందేమాతర గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని 1950 వ సంవత్సరంలో భారత రాజ్యాంగ సభ దీనిని భారత జాతీయ గీతంగా స్వీకరించిందని అన్నారు.ఈ గేయం భారతీయులలో దేశభక్తిని,ఐక్యతా భావాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చిందన్నారు. ఉద్యమకారులకు ఇది ఒక ప్రధాన ప్రేరణగా నిలిచిందని, వారిలో విప్లవ స్ఫూర్తిని నింపి, అహింసాయుత పోరాటానికి సిద్ధం చేసిందన్నారు.జాతీయ గీతం చారిత్రక నేపథ్యం, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఓసీపీ-3 డ్రాగ్‌లైన్ 11.77మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించింది

### ○ఏరియా జీఎం బండి వెంకటయ్య ○ఈఈ (ఈఅండ్ఎం) రాధాకృష్ణని సన్మానించిన జీఎం

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 07 (జనంసాక్షి) :**

సింగరేణి ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టులోని డ్రాగ్‌లైన్ యంత్రం అత్యుత్తమ ప్రదర్శనతో మరో మైలురాయిని చేరుకుంది. 31 సంవత్సరాలు పనిచేసి డ్రాగ్‌లైన్ యంత్రం మొత్తం 11.77 మిలియన్ క్యూబిక్ మీటర్ల (1177.69 లక్షల ఘన మీటర్లు) ఓవర్‌బర్డెన్ తొలగింపు పనిని పూర్తి చేసి, 1,40,530 ఉత్పాదక పని గంటలు విజయవంతంగా నమోదు చేసింది.మేనేజ్మెంట్ ఆమోదంతో, ఈ యంత్రాన్ని మైనింగ్ బెంచ్ స్థాయి ఆర్ఎల్ 720 నుండి ఆర్ఎల్ 840 వరకు సురక్షితంగా తరలించి, ఎటువంటి ఆపరేషనల్ అంతరాయం లేకుండా భూమి ఉపరితలంపై భద్రంగా నిలిపారు. ఈ సవాలుతో కూడిన పనిని అత్యంత నైపుణ్యంతో కూడిన సాంకేతిక ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ, ఖచ్చితమైన అమలుతో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సాధన ఆర్జీ-2 ఏరియాలోని ఇంజినీరింగ్ నైపుణ్యం, బృందపాటు, కృషికి ప్రతీకగా నిలిచింది. ఈ విజయాన్ని గుర్తిస్తూ, ఆర్జీ-2 జీఎం, ఇతర అధికారులు కలిసి ఈఈ (ఈఅండ్ఎం) రాధాకృష్ణని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఫోర్‌మ్యాన్‌గా సింగరెనిలో సేవ ప్రారంభించి, ప్రస్తుతం ఈఈ (ఈఅండ్ఎం) హొదాలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రగతి, నిబద్ధత, క్రమశిక్షణ సింగరెనీ ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తోందన్నారు. ఈ విజయవంతమైన సాధన ఓసీపీ-3 ఆపరేషనల్ చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, అధికారులు పి. అరవిందరావు, రాంచందర్, ఉజ్వల్‌బంద్యోపాధ్యాయ, రాజాజీ, విజయ్ కుమార్, వెంకటేష్, ఆశ్వీని తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ




**హుజురాబాద్, నవంబర్ 7 (జనం సాక్షి) :**హుజురాబాద్ పట్టణానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతి బాపు పూలే తెలంగాణ వెనుకబడిన బాలురు గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 67 మంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఎంజెపి అసిస్టెంట్ ప్రిన్సిపాల్ జి అంజయ్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కె. జగన్, ఎ. శ్రీనివాస్, సిహెచ్ ఓంకార్, పి ప్రశాంత్, ఎం. క్రాంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలలో రాణించిన విద్యార్థులు



**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 07, (జనంసాక్షి) :**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టిసాట్, తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంయుక్తగా పోటీ పరీక్షలు నిర్వహించారు. సంవత్సర విద్యార్థుల పోటీలలో ఉపన్యాస పోటీలో మొదటి స్థానం యం. మైథిలి, జిల్లా పరిషత్ పాఠశాల నారాయణపూర్ విద్యార్థిని దక్కించుకున్నారు. రెండవ స్థానం అలివియా, జిల్లా పరిషత్ పాఠశాల ఎల్లారెడ్డిపేట, మూడవ స్థానం ఆర్. శ్రీనిధి, జిల్లా పరిషత్ పాఠశాల దుమాలలు సాధించారు. వ్యాసరచన పోటీలో మొదటి స్థానం ఎల్. త్రిపుర, జిల్లా పరిషత్ పాఠశాల రొచర్ల గొల్ల పల్లి, రెండవ స్థానం ఎన్. దీక్షిత, జిల్లా పరిషత్ పాఠశాల దుమాల, మూడవ స్థానం తేజ శ్రీ, జిల్లా పరిషత్ ఎల్లారెడ్డిపేట సాధించారు. క్విజ్ పోటీలో మొదటి స్థానం జిల్లా పరిషత్ నారాయణపూర్, రెండవ స్థానం జిల్లా పరిషత్ ఎల్లారెడ్డిపేటలు సాధించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఎల్లారెడ్డిపేట కంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు, జిహెచ్ఎం అసోసియేషన్ మండల అధ్యక్షులు మనోహరచారీ, జిహెచ్ఎం అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి చంద్రశేఖర్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. మురళీధర్, జిల్లా పరిషత్ అల్మాస్‌పూర్ ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయింది నరసింహారెడ్డి



**ముస్తాబాద్ నవంబర్ 7 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు సెంటర్లలో ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయింది. ఒక దిక్కు వర్షాలు పడి రైతన్నలు నష్టపోతుంటే ప్రభుత్వం కొనుగోలు సెంటర్లలో వడ్లను కొనడం లేదు. రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంట నష్టపోవడం జరుగుతుంది. కాబట్టి తొందర తొందరగా తేమశాతం చూడకుండా కాంటాలు చేసి వడ్లను కొనుగోలు చేయాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండీ నర్సింహా రెడ్డి, మాజీ చైర్మన్ యాది మల్లేశం, పార్టీ నాయకులు చెవుల మల్లేశం, శీలం స్వామి, ముస్తాబాద్ మండల యూత్ ,నాయకులు,తాళ్ల రాజు గూడూరి భరత్,పడిగే ఆంజనేయులు, పూస బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## పొలాల వద్దకు దారి ఏర్పాటు చేయాలి ఈవోకు వినతి రైతులు



**ముస్తాబాద్ నవంబర్ 7 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ ఈవో రమేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు నరసింహారెడ్డి మాట్లాడుతూ పొలాల వద్దకు మట్టిరోడు ఏర్పాటు చేయాలి రోడ్డు లేక వడ్లు తీసుకురాలేకపోతున్నాం ఇబ్బందులు గురవుతున్నాం వెంటనే. మెయిన్ రోడ్డుకు వడ్లు తీసుకురావాలంటే మట్టి రోడ్లు లేక లోపల ఉన్న పొలాల వారికి ఇబ్బందుల గురవుతున్నాము వెంటనే చివరికి పొలాలు ఉన్న రైతులకు ఇబ్బందుల గురవుతున్నారు. వెంటనే మట్టి రోడ్లు ఏర్పాటు చేసి రైతులకు సహకరించాలని ఈవోను కోరినట్లు నరసింహారెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ మాజీ సర్పంచి నల్ల నరసయ్య, తాళ్ల రాజు, కంచం నరసింహులు, రైతులు పాల్గొన్నారు



## 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వందేమాతర గీతం

**సైదాపూర్ నవంబర్ 7 (జనం సాక్షి)** వందేమాతర గీతానికి శుక్రవారం రోజున 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సైదాపూర్ కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో ప్రిన్సిపల్ అనగోని తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో సామూహిక వందేమాతర గీతాలాపన నిర్వహించారు అనంతరం ప్రిన్సిపల్ అనగోని తిరుపతిగౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో వందేమాతర గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి సామాన్యులకు సమర యోధులుగా మార్చిందన్నారు ఈ గేయం అహింసాయుత భారత స్వాతంత్ర ఉద్యమంలో రణ నినాదంగా ఉపయోగప డింద న్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## వందే మాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన కామారెడ్డి పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనం సాక్షి)**వందే మాతరం గీతం భారతీయుల హృదయాల్లో దేశభక్తి రగిలించిన ఉద్యమ నినాదం.భారత జాతి బానిసత్వ విముక్తి మరియు ప్రజల చైతన్యానికి స్ఫూర్తిదాయకమైన వందే మాతరం గీతం.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నేతృత్వంలో సిబ్బందితో వందే మాతరం గీతం ఆలాపన చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నేతృత్వంలో వందే మాతరం జాతీయ గీతం 150వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ఆఫీసుల సిబ్బంది అందరితో కలిసి ఘనంగా నిర్వహించబడ్డాయి.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, గారు మాట్లాడుతూ వందే మాతరం గీతం భారతీయుల హృదయాల్లో దేశభక్తిని రగిలించే ఉద్యమ నినాదం, ఈ గీతం స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచింది. భారత మాత పట్ల భక్తి, త్యాగం మరియు దేశాభిమానానికి ఇది ప్రతీక. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తి, ఐక్యత మరియు జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయి. జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించడంలో, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలి అని జిల్లా ఎస్పి తెలిపారు.ఈ వేడుకలో జిల్లా ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు



## వందేమాతర గేయం స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గంగాధర్



**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 07, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు జాతీయ గేయం వందేమాతరంను ఘనంగా ఆలపించారు. వందేమాతరం గేయం స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలలో దేశభక్తిని స్ఫూర్తిని రగిలించిందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గంగాధర్ విద్యార్థులకు సూచించారు. అదే స్ఫూర్తిని నేటికి అందరం కలిసి కొనసాగించాలని కోరారు. బకించంద్ర చటర్జీ గేయాన్ని రచించి 150 యేళ్లు అవుతున్న సందర్భంలో విద్యార్థులు, అధ్యాపకులు కళాశాలలో గేయాన్ని ఆలపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గంగాధర్, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పరుశురాం, నీరటి విష్ణుప్రసాద్, చెరుకు భూమక్క, బుట్ట కవిత, జతోతు శ్రీను, అనుమలు రవిచంద్ర, ఎగోళం గౌతమి, బోధనేతర సిబ్బంది తాజుద్దీన్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్తిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 7, ( జనం సాక్షి )** మండలంలోని ఎర్ధం డి గ్రామం లో కొత్తగా మంజూరైన 10 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా, శుక్రవారం నాడు దరఖాస్తు దారుల స్థితిగతులను ఎంపీడీవో గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే దక్కుతాయని అన్నా రు.వారి వెంట కార్యదర్శి మనోజ్, జిపి సిబ్బంది ఉన్నారు.

# చేప పిల్లల విడుదల

**ముస్తాబాద్ నవంబర్ 7 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామంలో నీ ఊర చెఱువు , రేగుల చెరువులో 2 లక్షల పదివేల చేపలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా వెంకటస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ మండలంలో ముద్దు రాజు కులస్తులకు ఉపాధి దొరుకుతుంది. చేప పిల్లల వలన ఉపాధి దొరుకుతుంది. ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్ర , సెస్ డైరెక్టర్ అంజి రెడ్డి , జిల్లా డి ఎఫ్ సి ఎస్ అధికారిని సౌజన్య, ఏ ఈ ఓ రేవతి, నాయకులు కార్తీక్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జెల్ల మల్లయ్య,పండరి,తిరుపతి , మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

## మండల కన్వీనర్ బోట్ల రామస్వామి



**సైదాపూర్ నవంబర్ 7 (జనం సాక్షి)** విద్యార్థి దశ నుండే విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని మండల నిర్వహణ కమిటీ కన్వీనర్ బుట్ల రామస్వామి అన్నారు. శుక్రవారం వెంకేపల్లి ఉన్నత పాఠశాలలో టీ సాట్ మరియు గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస వ్యాసరచన క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విజేతలకు బోట్ల రామస్వామి విజేతలకు బహుమతులు చేశారు. ఉపన్యాస పోటీల్లో ప్రథమ ఆకునూరు పాఠశాల విద్యార్థి మండల ప్రగతి ద్వితీయ అమ్మనగుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థి ఆఫ్రిన క్విజ్ పోటీల్లో ప్రథమ రాయికల్ ఉన్నత పాఠశాల ద్వితీయ వెన్నంపల్లి ఉన్నత పాఠశాల వ్యాసరచన పోటీల్లో ప్రథమ బొమ్మకల్ ఉన్నత పాఠశాల విద్యార్థి సౌత్రిక ద్వితీయ స్థానాలువెంకపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి నైమోనిక లు సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాంకిరణ్ ఉపాధ్యాయులు సహోదర్ హన్మండ్ల భాస్కర్ అంజయ్య సురేష్ వేణు జయ గోపాల్ సింగ్ శ్రీనివాసరావు స్వప్న మంగ సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి, నాగారం, రొంపికుంట, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రాజు, సీఈఓ తిమ్మరాజు సంతోష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలోలో వందేమాతరం గేయాలాపన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనం సాక్షి)**వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగాభారత జాతీయ గీతం వందేమాతరం రచయిత బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భాగంగా కామారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.





## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన చైతన్య యూత్ వెల్ఫేర్ అసోసియేషన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల పరిధిలోని గిద్ద గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పై చైతన్య యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రాజుగారు, మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఫిసికల్ గా మెంటల్ ఎదుగుదల విషయంలో పౌష్టికాహారం చాలా కీలక పాత్ర పోషిస్తుంది. విద్యార్థులకు భోజన విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా చూడాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కు తెలియజేయడం జరిగింది. అలాగే మిడ్ డే మిల్స్ కార్మికులకు ప్రభుత్వం గత 7 నెలలగా వేతనం చెల్లిచంట్లేదు అని వాపోయారు. ఐతే ఇక్కడ విద్యార్థులు మధ్యాహ్న భోజన విషయంలో నష్టపోతున్నారు. కాబట్టి త్వరలో ఇట్టి విషయాన్నీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయాలని కోరారు. కార్యక్రవ ంలో సంతోష్, వేణు, రాజేష్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం పై పట్టింపు లేని మండల పరిషత్ అధికారులు



**గంభీరావుపేట నవంబర్ 7 (జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని స్కూళ్లకు మరియు అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో వందేవ ాతరం రచించి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రభుత్వం 10 గంటలకు వందేమాతరం గీతం ఆలపించాలని ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిషత్‌లో అధికారులు మాత్రం సమయానికి రాక నెమ్మదిగా 11 గంటలకు వచ్చి వందేమాతరం ఆలపించారు. వారిని చూసి పలువురు పదిమందికి చెప్పవలసిన అధికారులే సరిగ్గా టైం మెయింటెనెన్స్ లేదు ప్రజలకు ఎలా పని చేస్తారని ముచ్చరిస్తున్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో150 ఏళ్లు పూర్తి చేసుకున్న వందేమాతర గీతం




**గంభరావుపేట నవంబర్ 07 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని వివిధ ప్రభుత్వం కార్యాలయాల్లో భారత జాతీయ గేయమైన వందేమాతరం, ను రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజు తాసిల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ మేరకు పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి సామాన్యులను సమరయోధులుగా మార్చిందన్నారు. ఈ గేయం అహింసాయుత భారత స్వాతంత్రోద్యమంలో రణ నినాదంగా ఉపయోగపడిందన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి రెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు,

## ఎస్ఎస్ నగర్ ఆదర్శ పాఠశాల జె ఆర్ కళాశాలలో పోలీస్ కళాబృంచే అవగాహన



**సదా శివనగర్ నవంబర్ 7 (జనం సాక్షి)** ప్రేమలు మోసాలు యువత పెడదారి సైబర్ నేరాలు మాదక ద్రావ్యలపై అవగాహన కార్యక్రమంలికామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ. M. రాజేష్ చంద్ర .గారి ఆదేశా నుసా రంలి కామారెడ్డి జిల్లా లిపోలీస్ కళాబృందంచే అవగాహనాలి కార్యక్రమం నగర్ సబ్- ఇన్స్పెక్టర్ శ్రీ. పుష్పరాజ్ గారి చూచన మేరకులి కార్యక్రమం నిర్వహించడం జరిగిందిసైబర్ నేరాల టోల్ ఫ్రీచీశీ. 1930షి టీమ్స్ షి టీమ్స్ . No8712686094లి అత్యవసర సమయంలో %DAIL%100లి కాల్ చేయా లని రోడ్డు ప్రమాదాల నివారణ లిడ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్, మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారిలి మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలుపై భరోస టీమ్ అవగాహన కల్పించారు .అదేవిదంగా సేల్ ఫోన్స్ యూట్యూబ్. ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్లి సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలనిపోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్. రామంచ తిరుపతి %PC%. సాయిలు పాటలు మాటలలి ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం విజవంతం చేయడమైనది. ఈ లికార్యక్రమంలో సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ. %MAM%. సిద్ధిక్. %PC%. సంజయ్ కుమార్ గారు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ. రాజారెడ్డి మరియు స్టాఫ్ పాల్గొన్నారు. లి ధన్యవాదములు సార్

# ఘనంగా వందేమాతర గీతం



**పిట్లం నవంబర్ 07(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాల పురస్కరించుకొని మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలలో ,యువజన సంఘాల కార్యాలయంలో 150 సంవత్సరాల వందేమాతరం గీతాన్ని పురస్కరించుకొని గీతాలాపన చేయడం జరిగింది. శ్రీ సరస్వతీ శిశు మందిర్ పిట్లం పాఠశాలలో సామూహిక వందేమాతర గీతం ను ఆలాపన చేయడం జరిగింది ఈ ఆలాపన కార్యక్రమం లో విద్యార్థులు, మరియు విధ్వత్ సమితి కన్వీనర్ ఉడుగుల రాము వివరిస్తూ వందే మాతరం గేయం బ్రిటీష్ వాళ్ళ నుండి స్వతంత్రం సాధించు కోవడానికి మరియు భరతీయులనందరిని ఐక్యంగా ఉంచడం కోసం ఎంత గానో దోహద పడింది అని అన్నారు. 1905 లో యావత్ భారత యువత వందే మాతర ఉద్యమం లో పాల్గొని బ్రిటీష్ వారితో పోరాడటం జరిగింది ఇదే ఉత్సాహం మనమందరం ఇక ముందు కూడా వందే మాతరం ని స్పూర్తి గా తీసుకొని ఐక్యంగా ఉండి ప్రపంచం లో నే భారత్ ను అగ్రగామి దేశం గా విశ్వ గురు స్థానం పొందడం కొరకు మనమందరం సమిష్టి గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యక్షులు ఔసుల సంతోష్ , పూర్వ విద్యార్థులు జంగం, కృష్ణ ప్రసాద్ పోషకులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధానాచార్యులు గీత , ఆచార్యులు, మాతాజీ లు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో బోయిన్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బోయిన్ పల్లి నవంబర్ 07 (జనం సాక్షి)** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్‌కు మద్దతుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు సోమాజిగూడ డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడా కాలనీలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, మాజీ డీసీఎంస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్, సింగిల్ విండో చైర్మన్ వేసిరెడ్డి దుర్గ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మిపతి గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ సంబ లక్ష్మి రాజ్యం, మాజీ ఎంపీటీసీ అక్కనపెల్లి ఉపేందర్, వరాల నర్సింగం, కొలుపుల ప్రవీణ్, దిలీప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కారోబార్ గుండెపోటుతో అకాల మరణం



రామగుండం, జనంసాక్షి :అంతర్గాం మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన కారోబార్ తుడూరి శ్రీనివాస్ గౌడ్ (50) గుండెపోటుతో శుక్రవారం అకాల మరణం పొందాడు. ఇంట్లో ఒక్కసారిగా గుండెపోటు రావటంతో గమనించిన కుటుంబ సభ్యులు. 108 వాహనంకు సమాచారమిచ్చి వాహనం లో గోదావరిఖని అస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారని గ్రామస్తులు తెలిపారు. శ్రీనివాస్ గత 30 సంవత్సరాలుగా గ్రామ కారోబార్ గా సేవలందిస్తున్నాడు. సిఐటీయు అంతర్గాం మండల అధ్యక్షులుగా. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నాడు. మృదు స్వభావి సౌమ్యులుగా మంచి గుర్తింపు ఉన్న అయన మరణం యూనియన్ కు. గ్రామ పంచాయతీ వర్కర్లకు తీరని లోటు. అయన మరణం గ్రామంలో తీవ్ర విశాదాన్ని నింపింది. మృతునికి భార్య అంజలి. ఇద్దరు కుమారులు ఉన్నారు.

## వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

### ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు



గోదావరిఖని, జనంసాక్షి :సింగరేణి ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ అదేశానుసారం శుక్రవారం వందేమాతరం గీతం సామూహికంగా ఆలపించారు.అనంతరం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌జీ-1 యస్ఓ టు జియం చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి యస్ ఓ టు జియం చంద్రశేఖర్ మాట్లాడుతూ వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్త య్యాయన్నారు.బంకిమ్‌చంద్ర చటర్జీ 1875, నవంబరు 7న 'వందేమాతరం'గేయం రాశాడని అప్పటికే అతను బెంగాల్‌లో ఆధునిక సాహితీ సామ్రాట్టుగా సుప్రసిద్ధుడు,రచనలో సిద్ధహస్తుడు, స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఎందరో ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చిందన్నారు.సామాన్యులనూ సమరయోధులుగా మార్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం చంద్రశేఖర్, డిజియం (క్వాలిటి) నాగేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డిజియం (ఫైనాన్స్) ధనలక్ష్మిభాయి, ఎఐటియుసి జియం ఆఫీస్ ఇంచార్జ్ రమేష్, డివైపియం వేణు, అధికారులు భీమా, మోహన్‌రావు, వీరారెడ్డి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైబావోపేతంగా గోదావరి మహాహారతి



రామగుండం, జనంసాక్షి :వైబావోపేతంగా గోదావరి మహా హారతి బుధవారం సాయంత్రం నుండి రాత్రి వరకు అంతర్గామ్ లోని గోలివాడలో నిర్వహించారు.గోదావరి హారతి ఉత్సవసమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సింహాచారీ,రామాచారీలు వేదామంత్రాలు పటిస్తుండగా నదీమాతల్లికి కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి,దూపహారతి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో హారతి ఉత్సవసమితి ప్రతినిధులు కంద లోకానాదం, మాద ప్రభాకర్‌రెడ్డి, తమ్మనవేణి మల్లేశం,మీడివెల్లి అంజిబాబు, పద్మ,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓ బాధ్యతల స్వీకరణ



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల పంచాయతీ అధికారిగా సౌమ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన అల్వాల మారుతి బదిలీపై వెళ్లగా అతని స్థానంలో సౌమ్య బదిలీపై వచ్చారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### మండల విద్యాధికారి బానాల సదానందం



వేములవాడ, నవంబర్ 7 (జనంసాక్షి): విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని అర్బన్ మండల విద్యాధికారి బానాల సదానందం పేర్కొన్నారు. వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలను నమ్మకుండా తార్కిక ఆలోచనలు, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని నిజజీవితంలో వాటి ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 21న మండల స్థాయి, 28 న జిల్లాస్థాయి, డిసెంబర్ 12, 13 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్, ఉపాధ్యాయులు రవీందర్, సలాం, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు జింక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పిజీహెచ్ఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్



వేములవాడ, నవంబర్ 7 (జనంసాక్షి): వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పిజీహెచ్ఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో క్విజ్, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలో జిల్లా పరిషత్ రుద్రవరం పాఠశాలకు చెందిన ఎల్ సిద్ధార్థ, ఉపన్యాస పోటీలో బాలికల పాఠశాలకు చెందిన సి హెచ్ రిపిక, క్విజ్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె మోర్ధన్ గెలుపొందినట్లు ఎంపిక కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు పి.రాజారత్నం, బి. బన్నాజీ, బి.సదానందం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



ముత్తారం నవంబర్ 07(జనంసాక్షి): పెద్దపెల్లి జిల్లాముత్తారం మండలంలోని పలు గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పి ఏ సి ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు అన్నపురెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ద్వారా మద్దతు ధర నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## సీఎంఆర్ డెలివరీ, బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలి

ముస్తాబాద్ నవంబర్ 7( జనం సాక్షి)రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ ఆదేశించారు. సీఎంఆర్ సరఫరా, ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని రా రైస్ మిల్లులవారిగా కేటాయించిన ధాన్యం, ఎఫ్సీఐకి ఇచ్చిన బియ్యం వివరాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు.

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న విద్యార్థిని



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సమీన్ ఖాతూన్ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ వర్మ చేతులమీదుగా శుక్రవారం గోల్డ్ మెడల్ అందుకున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన వ్యాపారి రఫీక్ అహ్మద్ ఖాన్ కూతురు శాతవాహన యూనివర్సిటీలో ఉర్దూ మీడియం పట్టా సాధించారు. శాతవాహన పట్టభద్రుల స్నాతకోత్సవం సందర్భంగా కరీంనగర్లో జరిగిన కార్యక్రమంలో జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సమీన్ ఉర్దూ మీడియం ఎంఏ లో 80 శాతం మార్కులతో ఉర్దూ మీడియం లో టాపర్గా నిలిచారు దీంతో ఆమెను గవర్నర్ చేతుల మీదుగా సన్మానించి గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆమె గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ముస్లిం మైనార్టీ నాయకులు షౌకత్ ఖాన్, ఇమామ్, లల్లు, వసీం ఖాన్, మతిన్ ఖాన్, కే ఉపేందర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో జగిత్యాల జిల్లా నాయకులు

కథలాపూర్ నవంబర్ 7 (జనం సాక్షి) హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కి మద్దతుగా శుక్రవారం రోజున ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఈవీఎం నమోనా తో కూడిన బ్యాలెట్ పత్రాన్ని చూపిస్తూ ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర మార్క ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, జగిత్యాల జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ కథలాపూర్ మండల మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య, కథలా పూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్దినేని నాగేశ్వర్ రావు గుండారపు సౌజన్య గంగాధర్, పిఏసిఎస్ ఫ్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మి గంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకంపై ప్రజావేదిక.. జీపీ కార్మికులకు ఉపాధి హామీలో హాజరు




**పెద్ద కొడప్గల్ నవంబర్ 07 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 4వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం 24 గ్రామాలకు సంబంధించిన ఉపాధి హామీ పనులపై తనిఖీలిలో తేలిన విషయాలను ఏపీడీ వామన్ రావ్ దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులకు ఉపాధి హామీ పథకంలో హాజరు వేశారు. మరికొన్ని గ్రామాలలో ఒక వ్యక్తికి బదులు మరొక వ్యక్తి, కుటుంబ సభ్యులు పనికి హాజరైనట్లు తేలిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న వ్యక్తి ఉపాధి హామీ పనికి రాకుండానే హాజరు వేసి కూలి చెల్లించినట్లు తెలిపారు. మస్టర్లలో కూలీలకు బదులుగా సీనియర్ మేటు సంతకాలు చేస్తున్నట్లు, దిద్దుబాట్లు చేసినవి గుర్తించినట్లు తెలిపారు. కాటేపల్లి గ్రామంలో సుమారు 66 మంది గ్రామస్తులు ఉపాధి హామీ పథకంలో తమకు కూలి కల్పించాలని గత రెండు సంవత్సరాలుగా డిమాండ్లు రాసిస్తున్న మస్టర్ లలో పేర్లు రావడంలేదని తనిఖీ సమయంలో తెలిపినట్లు బృందం సభ్యులు తెలిపారు. ఉపాధి హామీ పనులు కొనసాగిన కొన్ని ప్రదేశాలలో పనికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయలేదని తెలిపారు. వీటిపై ఏపీడీ వామన్ రావ్ స్పందిస్తూ తగు చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వామన్ రావ్, ఎంపీడీవో బీ.ఆర్. అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ఏపీఓ సుదర్శన్, తదితరులు ఉన్నారు.

## మలావత్ పూర్ణ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న గడ్డం ఇందుప్రియ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనం సాక్షి)** మలావత్ పూర్ణ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగాపాకాల గ్రామంలో అంత్యక్రియలో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ అత్యంత పిన్న వయస్సులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి ప్రపంచ రికార్డు సృష్టించిన మలావత్ పూర్ణకు పితృవియోగం కలిగింది. ఆమె తండ్రి మలావత్ దేవీదాస్(50) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. గత కొంతకాలంగా కామారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కోమాలో ఉన్న ఆయన శుక్రవారం ఉదయం కన్నుమూశారు. అంత్యక్రియలు శుక్రవారం సాయంత్రం ఆయన స్వస్థలం నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పాకాల గ్రామంలో నిర్వహించారు. ఆయన పవిత్ర ఆత్మ శాంతికి చేకూరాలని కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా కోరారు. ఈ సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొని మాలావత్ పూర్ణ తండ్రికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వందేమాతర జాతీయ గేయానికి 150 ఏళ్ల చరిత్ర



**కథలాపూర్ నవంబర్ 7( జనం సాక్షి )**కథలాపూర్ మండలము సిరికొండ గ్రామంలో శుక్రవారం రోజున శ్రీరాం యూత్,యువజన సంఘాల ఆధ్వర్యంలో వందేమాతరం జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సామూహికంగా వందేమాతరం జాతీయ గేయం ఆలపించారు. గేయ రచయిత బంకించంద్ర చటర్జీకి నివాళులు అర్పించారు.అనంతరం జాతీయ జెండాను ప్రదర్శించారు. వందేమాతరం నినాదం లేని స్వాతంత్ర ఉద్యమం ఊహించలేమని తెలిపారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా గొప్ప స్ఫూర్తిని, ఉద్యమకాంక్షను వందేమాతర గేయం భారతీయుల్లో రగిలించిందన్నారు. వందేమాతరం అంటే మాతృభూమికి నమస్కారమని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో వందేమాతరం ఆలపించటం, ఒకరినొకరు వందేమాతరం అని పలకరించుకోవడం వల్ల వందే మాతరం ఉద్యమం అని పిలిచారన్నారు. వందేమాతరంను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నీలి శ్రీనివాస్, మల్యాల మారుతి, గాంధారి శ్రీనివాస్, ఉత్కం శ్రీధర్,సిరిమల్లె రాజశేఖర్, చిట్కూరి మహేష్,కాసోజి ప్రశాంత్, వీరేందర్,ఏలేటి రాజేందర్,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట చేనులో ప్రమాదవశాత్తు కింద పడి రైతు మృతి



**గంభీరావుపేట నవంబర్ 07 (జనం సాక్షి):** గజ సింగ వరంకు చెందిన ధ్యానబోయిన ఇజ్జయ్య (65) రైతు వరి పంట చేను వద్ద ఆకస్మాత్తుగ కింద పడి హటన్మరణం చెందాడు. ఎకరం పొలంలో సాగు చేసిన వరి పంట ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నేల వాలింది. పంట చేతికి వస్తుందో లేదో అంటూ దిగులు చెంది న రైతు పంట చేనులో ఒక్కసారిగా కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనంసాక్షి)**యాంటీ ర్యాగింగ్ పై శుక్రవారం అగ్రహారంలోని పాలిటెక్ విద్యార్థులకు పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు వివరించారు. విద్యార్థి జీవితంపై దాని ప్రభావం మరియు సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధానం గురించి వివరించారు. ర్యాగింగ్ నేరపూరిత చర్య అని, దానిలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్

**ఆర్మూర్, నవంబర్ 7 ( జనంసాక్షి):**రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాలలు నడపలేని స్థితిలో ఉన్నామని అసోసియేషన్ ప్రతినిధులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి వినతితో తెలిపారు.ప్రైవేట్ కళాశాలల నిరవధిక బందుకు సహకరించి,సంపూర్ణ మద్దతు అందించాలని అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరాల సుధాకర్ ఎమ్మెల్యేను శుక్రవారం కోరారు. ప్రైవేట్ కళాశాల బందుకు బిజెపి పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని,ప్రైవేటు కళాశాల వెన్నంటి ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ,గిరి,నవీన్,విజయ్,సుజన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలు



**ఆర్మూర్,నవంబర్ 7 ( జనంసాక్షి)** :ఆర్మూర్ పట్టణ పరిధిలోని పలు లాడ్జిలు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారాయి. లాడ్జిలో అధిక లాభాల కోసం వికృత చేష్టలకు పాల్పడుతున్నాయి కొందరు లాడ్జిలను పేకాట స్థావరాలుగా,వ్యభిచార కూపాలుగా మారిస్తే, ఇంకొందరు యువతి యువకులకు ప్రైవసీ రూములను ఇచ్చి పెడదోవ పట్టిస్తున్నారు.లాడ్జిల నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ గదులను అద్దెకు ఇచ్చే వారి వివరాలను కూడా నమోదు చేసుకోవడం లేదని తెలుస్తోంది.లాడ్జిల నిర్వాహకులు ఎవరికి అనుమానం రాకుండా కొత్త తరహా పద్ధతిలో రెండు మార్గాలు ఎంచుకొని రహస్య చీకటి గదులను ఏర్పాటు చేస్తున్నారు. లాడ్జిలో సగటు ధరలకే వసతులు ఉండగా, అధిక ధనార్జన ధ్యేయంగా యువతి యువకుల కోసమే గంట వారిగా చార్జీలు వసూలు చేస్తున్నారు. **లాడ్జిలో పట్టుబడ్డ జంటలు** ?
పట్టణ నడిబొడ్డున గల ఓ లాడ్జిలో మూడు జంటలను పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు సమాచారం.గురువారం మధ్యాహ్నం లాడ్జిపై దాడి చేసి రూములను తనిఖీ చేయగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఐదుగురు వీరిలో ముగ్గురు మహిళలు,ఇద్దరు పురుషులు, చదువుకుంటున్న యువతీ యువకుల జంటను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.పోలీసుల నుండి ఇంకాస్త విషయాలు తెలియాల్సి ఉంది.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట వందేమాతర గీతం



**ముత్తారం నవంబర్ 7 (జనం సాక్షి)** భారత జాతీయ గేయమైన వందేమాతరం, ను రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ముత్తారం తహసీల్దార్ మధు సూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు.ఈ గేయాన్ని బంకించంద్ర చటర్జీ నవంబర్ 7న 1875లో వ్రాశారని అన్నారు.ఈ గేయం అహింసాయుత భారత స్వాతంత్రోద్యమంలో రణ నినాదంగా ఉపయోగపడిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ షఫీ తోపాటు సీనియర్ అసిస్టెంట్ సందీప్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ త్రిజేయ్,ఆర్ఐలు నరేన్ సాయి,రాజబాబు,జిపిఓలు రికార్డ్ అసిస్టెంట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంటలో ఘనంగా వందేమాతర గీతా లాపన

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, నవంబర్ 7 (జనం సాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో శుక్రవారం రోజున వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం రచించి ఇప్పటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించా లనే ఉద్దేశంతో శుక్రవారం రోజున పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ అధికారులతో ఘనంగా వందేమాతరం గీతాలాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలతో బీసీ రిజర్వేషన్ల సాధన



**ముస్తాబాద్ నవంబర్ 7 (జనం సాక్షి)**బీసీ కుల సంఘాల అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మి స్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాలసిన రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేయడం జరుగు తుందని ముస్తాబాద్ లో జరిగిన బిసి జేఏసీ సమావేశంలో వివిధ కుల సంఘాలకు సంబంధించిన నాయ కులతో సుదీర్ఘంగా చర్చలు జరిపి 16 , ఆదివారం ముస్తాబాద్ మండల జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో సమిష్టిగా అందరు కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసారు మండలంలో గ్రామంలో ఉన్న కుల సంఘాల నాయకులు బీసీ రాజకీయ పార్టీ ల నాయకులు మేధావులు అందరు ఆదివారం జరిగే కార్యమము విజయవంతం చేయగలరు అని మండల బీసీ నాయకులకు పిలుపునిచ్చారు

## భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 44 టోల్‌ప్లాజా వద్ద స్పెషల్ డ్రైవ్ 1,139 వాహనాల తనిఖీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనంసాక్షి)** బిత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 44 టోల్ ప్లాజా వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శుక్రవారం 1,139 వాహనాలను తరికేసిన పోలీసులు అందులో భాగంగా షబ్బీర్జీ ఖురానా ట్రావెల్స్ డ్రైవర్ మద్యం సేవించి బస్సును నడుపుతుండగా ఆ బస్సును సీజ్, చేసి 45 మంది ప్రయాణికులు సురక్షితంగా తరలించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన మరో 27 మందిపై కేసులు నమోదు చేశారు. ప్రజల భద్రత కోసం కఠిన చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దు మీ నిర్లక్ష్యం మీ ప్రాణాలకే కాదు, ఇతరులకూ ప్రమాదం అన్నారు మద్యం సేవించి వాహనం నడపితే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి -44 టోల్‌ప్లాజా వద్ద గురువారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో వచ్చిపోయే ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, లారీలు, డీసీఎంలు, కార్లు వంటి వాహనాలను చెక్ చేశారు. ఇలా మొత్తం 1,139 వాహనాలను తనిఖీ చేయగా 27 మంది డ్రైవర్స్ మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ముఖ్యముగా ఈ తనిఖీల్లో షబ్బీర్జీ ఖురానా ట్రావెల్స్ బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్న సమయంలో డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడుపుతున్నట్లు గుర్తించారు. వెంటనే ఆ బస్సు డ్రైవర్‌ను వాహనం నుంచి దించి, ప్రయాణికులను సురక్షితంగా వేరే బస్సులో తరలించి, అనంతరం ఆ బస్సును సీజ్ చేసి, డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌ను బిక్నూర్ సీఐ సంపత్ ఆధ్వర్యంలో 8 బృందాలు సమర్థవంతంగా నిర్వహించాయి. డ్రైవ్‌లో పాల్గొన్న సిబ్బంది వాహనాలను శ్రద్ధగా తనిఖీ చేసి ప్రజల భద్రత కోరుతూ విధులు నిర్వహిస్తూ మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ: మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీతిగా నేరం మాత్రమే కాదు అది ప్రాణాలతో చేసే ప్రమాదకర ఆట. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనాలు నడిపే డ్రైవర్లు, ఆర్టీసీ మరియు ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్లు, ట్రక్కులు, లారీలు, కార్లు నడిపేవారు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు. మీ నిర్లక్ష్యం మీ ప్రాణాలను మాత్రమే కాదు, ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తుంది. ట్రాఫిక్ నియమాలు పాటించండి మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ సురక్షిత గమ్యం మా లక్ష్యం, జిల్లా లక్ష్యం అని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ఇలాంటి స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరంగా కొనసాగుతయని జిల్లా ఎస్‌పి తెలిపారు.



## వరి మొక్కజొన్న రైతులను ఆదుకోండి

### ఇన్చార్జి కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన మాజీ జెడ్పిటిసిలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వరిధాన్యం కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని వెంటనే వాటిని అరికట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విక్టరీని శుక్రవారం మాజీ జెడ్పిటిసిలు కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే మార్క్ పేడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన ఇంతవరకు ఎక్కడ కూడా కాంటాలు చేయడం లేదని, వెంటనే మార్క్ పెడ్ వారి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కాంటాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజక వర్గంలోని ఎనిమిది మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం 16% రాగా అదే రైస్ మిల్లులవద్దకు వెళ్లగానే 19 శాతం ఉందని ప్రతి లారీకి రైతుల వద్ద నుండి 8 నుంచి 10కింటల వడ్లను రైస్ మిల్లర్ దోపిడి చేస్తున్నారని వారు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కొనుగోలు సెంటర్లో ఉన్న తేమశాతం మిషన్ రైస్ మిల్లర్ వద్ద ఉన్న తేమ శాతం మిషన్ అధికారులు పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేశారు. సదాశివనగర్ మండలం పద్మాజివాడి సింగిల్ విండో పరిధిలో భూంపల్లి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ ఇంతవరకు చేయడం లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యపై తాను ఎఫ్ సి ఐ మరియు మార్క్ పేడ్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ ను కలిసిన వారిలో నాగిరెడ్డిపేట సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసిలు మనోహర్ రెడ్డి పడిగెల రాజేశ్వరరావు గాంధారి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు ఉన్నారు.



## నిరుపేద చిన్నారులకు గౌన్ల పంపిణీ

### ఏఎస్పి శేషాద్రిని రెడ్డి

**వేములవాడ, నవంబర్ 7(జనంసాక్షి):**
నిరుపేద చిన్నారులకు, ఆనందాన్ని పంచాలనే గొప్ప సంకల్పంతో వేములవాడ పట్టణంలో ఓ అద్భుతమైన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి బెడ బుడగ జంగాల కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు శుక్రవారం శాలువాలతో ప్రత్యేకంగా కుట్టించిన గౌన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిణి రెడ్డి స్వయంగా చిన్నారులకు అందజేశారు. పేద కుటుంబాల పిల్లలకు కొత్త దుస్తులు అందించాలనే సదుద్దేశంతో ఈ గౌన్లను తయారు చేయించి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే ఏ ఎస్పి శేషాద్రిణి రెడ్డి సేవా దాతృత్వం పై హర్షం వ్యక్తం అవుతుంది. ఈ పంపిణీ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీఐ వీరప్రసాద్ పాల్గొని ఇలాంటి సహాయక కార్యక్రమాలు మరికొందరికి ప్రేరణగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంపై బెడ బుడగ జంగాల కాలనీ వాసులు, నిరుపేద కుటుంబాలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 07 (జనంసాక్షి):**
ఇటీవల కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ శుక్రవారం రోజు జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కర్ర రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించగా, కర్ర రాజశేఖర్ బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వినియోగదారులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన పూర్తిగా సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు.

## పెండింగ్ ఫీజు బకాయిలు వచ్చేవరకు ఉద్యమిస్తాం

### విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం : విద్యార్థి సంఘాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 7 జనంసాక్షి**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్షలాదిమంది విద్యార్థులకు సంబంధించిన ఫీజుబకాయలు చెల్లించకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు యాజమాన్యాలు విద్యార్థులు గురవుతున్నారని, రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా కళాశాల యాజమాన్యాలు బంద్ ను నిర్వహిస్తున్నాయని,నేటితో నాలుగో రోజుకు చేరుకోవడం జరిగిందని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ లో ఉన్న పూర్తి బకాయాలను చెల్లించి న్యాయం చేయాలని అన్నారు. పెండింగ్ ఫీజు బకాయలు వచ్చేవరకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వము విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు,బివిఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముధాం అరుణ్,బివిఎమ్ పట్టణ ఇన్చార్జి బుల్లెట్,ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు రాహుల్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




## కరాటే మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్యకు హీరో సుమన్ చేతుల మీదుగా ఘన సన్మానం..

### జాతీయస్థాయిలో కరాటే లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఐలయ్య.. ఐలయ్య ను అభినందించిన హీరో సుమన్..

**చిగురుమామిడి నవంబర్ 07 (జనంసాక్షి):**
ప్రముఖ కరాటే మాస్టర్ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బొల్లి ఐలయ్య విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో రాణిస్తున్న తరుణంలో ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా సన్మానం జరిగింది. కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ కు హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం చాలా సంతోషంగా ఉందని వారి అభిమానులు చెబుతున్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం ఇండోర్ స్టేడియంలో నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్ విజయవంతంగా జరగడంలో ఐలయ్య ముఖ్య పాత్ర పోషించారు. ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా సినీస్టార్ సుమన్ చీఫ్ గెస్ట్ గా కరీంనగర్ కు హాజరయ్యారు. ఎంతోమంది విద్యార్థులకు కరాటే నేర్పి వారిని జాతీయస్థాయిలో రాణించేలా ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని, ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం ఎంతో సంతోషంగా




ఉందని వారి అభిమానులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నమెంట్ లో టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా శ్రీనివాస్, ప్రవీణ్,వసంత్ కుమార్, రాజిరెడ్డి,సురభి వేణుగోపాల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలానికి చెందిన కరాటే మాస్టర్లు బండారుపల్లి రమేష్,దెంచనోజు భానుతేజ,నాయకపు రవితేజ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడించిన ఐక్యవేదిక సంఘాలు..

- కమిషనర్ అరుణశ్రీని సస్పెండ్ చేయాలి..
- ఎమ్మెల్యే కనుసన్నల్లో గుడుల కూల్చివేత..
- ఐక్యవేదిక నాయకులు మహేష్..సంజీవ్‌కుమార్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోదావరిఖని నగరంలో దారి మైసమ్మ గుడులను కూల్చిన విధ్వంసాన్ని నిరసిస్తూ అన్ని రాజకీయ పార్టీలు,కార్మిక సంఘాలు, కుల సంఘాలు, హిందూ పరివార క్షేత్రాల ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ గుడిప్రాంగణం ముందు సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సమిష్టిగా మైసమ్మ గుడుల కూల్చివేతపై నిరసనగా భవిష్యత్తు కార్యచరణ ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం కూల్చిన మైసమ్మ గుడుల దగ్గర బస్తీవాసులతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా ఆదివారం ఎక్కడైతే గుడులు కూల్చారో అక్కడ ప్రక్షాళన కోసం పూజలు నిర్వహించి శుద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల్ల మహేష్, కొండపర్తి సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో అన్ని సంఘాల సమన్వయంతో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మైసమ్మ గుడిలను కూల్చిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీని వెంటనే సస్పెండ్ చేయాలని, పూర్తిగా ఎమ్మెల్యే కనుసనల్లో జరిగిన ఈ విధ్వంసకాండకు రామగుండం ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించకపోవడంతో ఆగ్రహించిన హిందూ నాయకులు రాజీవ్ రహదారిపై కూర్చొని రాస్తారోకో నిర్వహించి నిరసనను వ్యక్తం చేశారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌లు, ఏసీపీ మడత రమేష్ చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్‌తో హిందూ ఐక్యవేదిక నాయకులతో మాట్లాడించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో నిరసనను విరమించారు. హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల్ల మహేష్, కొండపర్తి సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ దారి మైసమ్మ గుడులను కూల్చడమే కాకుండా అక్కడ మలమూత్ర విసర్జనలు చేస్తారని అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ చెప్పడం హిందూ సమాజాన్ని అవమానించడమేనన్నారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించిన అడిషనల్ కలెక్టర్‌పై హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాల్లో వివిధ హిందూ సంఘాలు, నాయకులు మేరుగు హనుమంత్‌గౌడ్,కౌశిక హరి, రామ్మూర్తి గౌడ్, రసమల జనార్ధన్, ఇసంపల్లి వెంకన్న, కందుల సంధ్యారాణి, సులువ లక్ష్మీ నరసయ్య,అచ్చ వేణు,సురేష్ భవాని,దామోదర్‌రెడ్డి, బక్కి కిషన్, యాదగిరి సత్తయ్య, అంబటి నరేష్‌యాదవ్, అయోధ్య రవీందర్, మచ్చ విశ్వాస్, అడిగోప్పల రాజు,పైతరి రాజు, సంతోష్‌రెడ్డి,రావుల మధు,వడ్లకొండ రవీందర్, మంథని శ్రావణ్,వడ్లూరు దేవయ్య, కొండపర్తి నరహరి, ఐలన్న, లింగయ్య యాదవ్, ఎంచర్ల మహేష్, పున్నం శశికుమార్, పిడుగు కృష్ణ, ప్రవీణ్‌కుమార్, సింహాచలం రత్నాకర్, అయిత పవన్, మిట్టపల్లి సతీష్, అపర్ణ, గుండెబోయిన భూమయ్య, బొబ్బిలి సతీష్ వాసర్ల జోసెఫ్, దొమ్మేటి వాసు, వందల సంఖ్యలో హిందూ బంధువులు యువకులు పాల్గొన్నారు.



# వందేమాతరం గీతం దేశభక్తికి శాశ్వత ప్రతీక

- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**వేములవాడ రూరల్, నవంబర్ 7 (జనంసాక్షి):**
వందేమాతరం గీతం రచించబడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో సిబ్బంది శుక్రవారం విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాలాపన చేశారు. అనంతరం విద్యార్థుల కు పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బంకిమ్ చంద్ర చటర్జీ 1875 లో రచించిన ఈ గీతం స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చిందన్నారు. “వందే మాతరం” అనే మంత్రం అప్పటి యువతలో దేశభక్తిని రగిలించిందని,ఈ గీతం భారత జాతీయోద్యమానికి ఆత్మగా నిలిచిందన్నారు. ఇది కేవలం ఒక పాట కాదని దేశప్రేమ, త్యాగం, ఐక్యతలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై వెంకట్రాజం, ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజం, కానిస్టేబుల్ లు వెంకటేష్, శ్రీనివాస్, సతీష్, ఆరిఫ్, రమేష్, లహరి ప్రియ, వినయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్‌జీ వ్యవస్థాపక దినోత్సవం..

## సింగరేణి పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**



స్థానిక ఆర్‌సిఓఏ క్లబ్ ఎదురుగా ఉన్న బెడెన్ పావెల్ పార్క్ వద్ద భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బీఎస్‌జీ) వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 7వ తేదీని పురస్కరించుకుని పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొదట భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బీఎస్‌జీ) జెండా ఎగురవేసారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ మెడలో ధరించు స్కార్ఫ్‌లను ఆవిష్కరించి అందజేశారు. ఇదే సందర్భంగా (బీఎస్‌జీ)వ్యవస్థాపక దినోత్సవ ప్రత్యేక స్టిక్కర్స్‌ను వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ 1950లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను స్థాపించబడిన రోజును ప్రపంచ చరిత్రలో బెడెన్ పౌల్ ఒక నూతన ఒరవడిని స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్థ సేవలో ఎందరికో స్ఫూర్తి ప్రధాతగా నిలిచారన్నారు. దేశ సేవలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎనలేని సేవా చేస్తూ వారి సేవలను మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా స్కౌట్ అండ్ గైడ్స్‌కు శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోవర్ స్కౌట్ మాస్టర్స్ కె.బుచ్చయ్య, ఎ.దేవందర్, డి.కుమార్, స్వర్ణలత, లక్ష్మికుమారి, రాజయ్య, జి. కుమార్, సెయింట్ ఫాల్స్ హైస్కూల్, సింగరేణి పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల రక్షణలో గుర్తింపు సంఘం విఫలం..

## సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీడీకే.2వ ఇంక్లయిన్‌లో అనబోయిన శంకరన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ తాజాగా యాజమాన్యం తీసుకువచ్చిన కార్మికుల తొలగింపు విధానాన్ని తీసుకువచ్చిన సర్కులర్‌పై గుర్తింపు సంఘం యాజమాన్యంతో మాట్లాడకుండా పోరాటాలు చేస్తుంటే యాజమాన్యం ప్రభుత్వ సంఘం ఆపుతున్నారని విమర్శించడం కోసమే కార్మికుల్లో ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. యాజమాన్యం సర్క్యులర్ ఇవ్వడంతోనే వెంటనే గొప్పలు చెప్పుకునే గెలిచిన సంఘాలు ఈ తొలగింపు సర్కులర్ పట్ల మాకు తెలియదని దాటవేయడం ఎంతవరకు సమంజసమో చెప్పాలని అన్నారు. మెడికల్ బోర్డుకు అప్లయ్ చేసుకున్న వారు అనారోగ్య సమస్యలతో డ్యూటీలకు హాజరు కాలేకపోతుంటే వారిని కౌన్సిలింగ్ పేరిట కుటుంబ సభ్యులతో రమ్మనడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ప్రతినెల డ్యూటీలు చేస్తూ ఏదో ఒక నెల డ్యూటీలు చేయని వారిని కూడా ఈ కౌన్సిలింగ్ పేరిట పిలుస్తూ మనస్థాపానికి గురిచేసే విధానాలను యాజమాన్యం మానుకోవాలని అన్నారు. తాజాగా తీసుకువచ్చిన సర్కులర్ గుర్తింపు సంఘానికి తెలవకపోతే వారి నాయకులు పత్రికలలో స్వాగతిస్తున్నామంటూ ఏ విధంగా ప్రకటన ఇస్తారని చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్, పిట్ కార్యదర్శి అనబోయిన శంకరన్న, సమ్మన్న,కుమార్,మధుబాబు,శ్రీనివాసరావు, జనార్ధన్‌రెడ్డి,తాళ్ళ శ్రీనివాస్, మేదరి కుమార్,శ్రీను, వెంకన్న,సంపత్, 50 మంది పిట్ కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.






# 16న పెండింగ్ డిపెండెంట్‌లకు ఉద్యోగ నియామక పత్రాలు..

- మెడికల్ బోర్డు నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకారం..
- 10న డైరెక్టర్-పా స్ట్రక్చర్ సమావేశం, 11న జేసీసీ సమావేశాలు..
- సీఎండీని కలిసిన గుర్తింపు సంఘ నాయకులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్‌లకు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నియామక ఉత్తర్వులు నవంబర్ 16న కొత్తగూడెంలో యాజమాన్యం జారీ చేసేందుకు అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సి అండ్ ఎండిని, డైరెక్టర్-పాను కలిశారు. కార్మికుల సమస్యల పై చర్చించగా పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. ముఖ్యంగా గత ఏడు నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును ఈ నెలాఖరిలోపు పెట్టడానికి ఒప్పుకున్నారని వారు తెలిపారు. అదేవిధంగా మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయిన ఉద్యోగుల వారసులు మెడికల్ అన్‌ఫిట్ అయి పోస్టింగ్‌కు ఎదురుచూస్తున్న దాదాపు 473 మంది నవయువకులకు ఈనెల 16న కొత్తగూడెంలో పోస్టింగ్ ఆర్డర్స్ అందచేస్తారని వారు తెలిపారు. అదేవిధంగా సింగరేణిలో ప్రణాళిక ప్రకారం జరిగే చైర్మన్ అండ్ మేనేజింగ్, డైరెక్టర్-పా స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సమావేశం ఈనెల 10న, జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం 11న జరుపుటకు ఒప్పుకొన్నారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా కార్మికుల పెండింగ్ సమస్యలను స్ట్రక్చరల్ కమిటీ సమావేశంలో చర్చించి పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. అధికారులను కలిసిన వారిలో ముస్కె సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్టీ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన

- వందేమాతరం మహోజ్వల మంత్రం - బిజెపి సీనియర్ నేత మిట్టపల్లి ప్రవీణ్ కుమార్



**సుల్తానాబాద్,నవంబర్ 07 (జనంసాక్షి) :**
మున్సిపాలిటీలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బంకిం చంద్రచటో పాధ్యాయ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న, సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, పిలుపుమేరకు వందేమాతరం గీతం ఆలపించడం జరిగిందని బిజెపి సీనియర్ నేత మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వందేమాతరం అనేది ఒక నినాదమే కాదని, జాతి విముక్తి కోసం జరిగిన ఉద్యమానికి ప్రతీకని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపై తీసుకువచ్చిన మహోజ్వల మంత్రమన్నారు. వందేమాతర ఇచ్చిన శక్తితో ప్రతి పౌరుడు ఓ ఉద్యమ కనికగా మారారని కొనియాడారు. వందేమాతరం నినాదంతో ఎందరో మహానుభావులు స్వాతంత్ర పోరాటం చేసి చరిత్రలో చిరస్మరణీయులయ్యారని అన్నారు. ఈ,కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరు సంతోష్ కుమార్,చిట్టవేణి సదయ్య, వలస సాయికిరణ్,కొమ్మిడి రాజేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, దేశెట్టి సాయికుమార్, భాగ్యలక్ష్మి,ఎల్లంకి రాజు,తదితరులు పాల్గొన్నారు.